క్లుప్తంగా

వైద్య రంగానికి ప్రభుత్వం పెద్దపీట

జరుగుమల్లి: గ్రామాల్లో విస్తృతంగా వైద్య సేవలు నిర్వహిస్తూ అవసరమైన వారికి మందులు పంపిణీ చేస్తున్నట్లు జరుగుమల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి కావ్య పేర్కొన్నారు. నందనవనం సచివాలయ పరిధిలో మంగళవారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. 65 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ప్రజలు ఆరోగ్య సూత్రాలు పాటించాలని సూచించారు. డాక్టర్ కావ్య మాట్లాడుతూ.. వైద్య రంగానికి ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి పెద్ద పీట వేశారని పేర్కొన్నారు. ఎంపీహెచ్ఎస్ చంద్రశేఖర్, ఎంఎల్‌హెచ్‌పీ ఎస్.హెప్సిబా, ఎంపీహెచ్ఏ సురేష్, ఏఎన్ఎం ప్రమీలా ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

శివాలయంలో భక్తుల పూజలు

టంగుటూరు: కార్తీక మాసం ప్రారంభం సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల్లో కొలువై ఉన్న ఆలయాల్లో మహిళలు కార్తీక దీపాలు వెలిగించారు. జమ్ములపాలెంలోని అన్నపూర్ణ సమేత కాశివిశ్వేవరాలయంలో, పంచముఖేశ్వర స్వామి 1116 శివలింగాల ఆలయంలో భక్తులు విశేష పూజలు నిర్వహించారు. పసుకుదురులోని పురాతన శివాలయం, టంగుటూరు శివాలయంలో స్వామివారికి అభిషేకాలు నిర్వహించారు. .

గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం


టంగుటూరులో గ్రంథాలయ వారోత్సవాలను ప్రారంభిస్తున్న ఈఓఆర్డీ జగదీష్‌బాబు

టంగుటూరు: స్థానిక శాఖ గ్రంథాలయంలో లైబ్రేరియన్ గుమ్మడి వర్ధనరాజు ఆధ్వర్యంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను మంగవారం ఈఓఆర్డీ నర్రా జగదీష్‌బాబు ప్రారంభించారు. నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

భైరవకోనలో భక్తుల సందడి

సీఎస్‌పురం (పామూరు): మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన భైరవకోన కార్తీక మాసం సందర్భంగా భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా కాలభైరవుడు, నగరేశ్వరుడు, త్రిముఖదుర్గాదేవి ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో కార్తీకదీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ చైర్మన్ సిద్ధు రమణారెడ్డి, ఈఓ నర్రా నారాయణరెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు వసతులు, అన్నదానం నిర్వహించారు.

ఆలయాల్లో కార్తీక మాస ప్రత్యేక పూజలు

కనిగిరి రూరల్: కార్తీక మాసం ప్రారంభోత్సవం సందర్భంగా పట్టణంతో పాటు, మండలంలోని పలు ఆలయాల్లో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక సాయిబాబా దేవస్థానంలో భవానిశంకర స్వామికి సామూహిక పంచామృత రుద్రాభిషేకాలు చేశారు. ఆలయంలోని నాగేంద్రస్వామికి దీపాలు వెలిగించి మహిళలు విశిష్ట పూజలు చేశారు.

ప్రభుత్వ పాఠశాలలు పేద విద్యార్థులకు వరం

సీఎస్‌పురం (పామూరు): ప్రభుత్వ పాఠశాలలు పేద విద్యార్థులకు వరం లాంటివని తూనికలు కొలతలు శాఖ మాజీ డిప్యూటీ డైరెక్టర్ చిట్టిబోయిన పెదమౌలాలి అన్నారు. మండలంలోని చెన్నపునాయునిపల్లి ఎంపీయూపీ పాఠశాలలో హెచ్ఎం ఎస్‌యం.చాంద్‌బాషా అధ్యక్షతన మంగళవారం జరిగిన కార్యక్రమంలో గ్రామానికి చెందిన పాఠశాల పూర్వవిద్యార్థి తూనికలు కొలతలు శాఖ మాజీ డిప్యూటీ డైరెక్టర్ చిట్టిబోయిన పెదమౌలాలి పాఠశాలకు 10 కుర్చీలు, మైక్, వాటర్ ఫ్రిజ్‌ను అందజేయగా ఆయనను ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ గతంలో పాఠశాలకు దాత సరస్వతి విగ్రహం సొంతనిధులతో ఏర్పాటుచేశారన్నారు. మానవహక్కుల కమిషన్ అధ్యక్షుడు డాక్టర్ గౌస్, డాక్టర్ రజాక్, సర్పంచ్ సుబ్బయ్య, చిట్టిబోయిన వెంకటేశ్వర్లు, నూనె తిరుపతయ్య, జక్కా నరసింహారావు పాల్గొన్నారు.

దోమ, రెక్కల పురుగు నివారణకు రాయితీపై వలలు

మద్దిపూడి: పండ్ల తోటలు సాగు చేసిన రైతులకు రాయితీపై యాంటీ బర్డ్ ఇన్‌సైడ్ నెట్లు పంపిణీ చేస్తున్నట్లు ఉద్యాన శాఖాధికారి డి.సంధ్య తెలిపారు. మంగళవారం మండలంలోని దుగ్గిరెడ్డిపాలెం, మద్దిపూడి గ్రామాల్లో సాగు చేసిన దానిమ్మ, బత్తాయి, నిమ్మ, మిరప తోటలను ఆమె పరిశీలించారు. దానిమ్మ తోటల్లో రసం పీల్చే రెక్కల పురుగులను గుర్తించి నివారణ చర్యలను వివరించారు. రెక్కల పురుగు నివారణకు వినియోగించే యాంటీబర్డ్ ఇన్‌సైడ్ నెట్(హెక్టార్ విస్తీర్ణానికి)ను రైతులకు రాయితీపై రూ.33 వేలకు లభిస్తుందని పేర్కొన్నారు. మిరపలో ఆకుతొలిచే పురుగు నివారణ చర్యలను రైతులకు వివరించారు. కార్యక్రమంలో హెచ్ఈఓ డి.ధనలక్ష్మి, వీఏఏ శివ పాల్గొన్నారు.

జగనన్న పాలనలో రాష్ట్రం సస్యశ్యామలం


పామూరులో జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ


టంగుటూరులో సంక్షేమ పట్టికను ప్రారంభిస్తున్న వరికూటి అశోక్‌బాబు


కూచిపూడిలో సచివాలయం వద్ద మాట్లాడుతున్న ఎంపీపీ వాకా వెంకటరెడ్డి

వెలిగండ్ల: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాలుగున్నరేళ్ల పాలనలో రాష్ట్రం సస్యశ్యామలంగా ఉందని జెడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి అన్నారు. మండలంలోని మరపగుంట్ల సచివాలయం పరిధిలో మంగళవారం ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నుంచి అందిన సేవల గురించి, సంక్షేమం, అభివృద్ధి గురించి ప్రజలకు తెలియచేయడమే కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. అనంతరం మానమ్మకం నువ్వే జగనన్న అనే డిజిటల్ బోర్డును ఆవిష్కరించారు. ఎంపీడీఓ టి.సుకుమార్, మరపగుంట్ల సర్పంచ్ వై రాజేశ్వరి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ కాకర్ల వెంకటేశ్వర్లు, వెలిగండ్ల ఎంపీటీసీ వెంకటేశ్వరరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

కనిగిరి రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ పాలన దేశానికే ఆదర్శనీయమని మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. స్థానిక 7వ సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ వర్గాల సంక్షేమం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలోనే జరిగిందన్నారు. తొలుత జెండా ఆవిష్కరణ చేసి, సంక్షేమ పథకాల లబ్ధి డిస్‌ప్లేను ప్రారంభించారు. కౌన్సిలర్ శ్రీరాం సతీష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి సీహెచ్ సాల్మన్, పార్టీ పట్టణ అధ్యక్షుడు రంగనాయకులరెడ్డి, న్యాయవాది సాల్మన్, వైస్ చైర్మన్‌లు పులి శాంతి గోవర్ధన్, కౌన్సిలర్లు పాల్గొన్నారు. మండలంలోని చిన ఇర్లపాడులో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ ఎంపీపీ దంతులూరి ప్రకాశం, జెడ్పీటీసీ కస్తూరిరెడ్డి పాల్గొన్నారు. సర్పంచ్ దానమ్మ బాబుల అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు, సొసైటీ చైర్మన్ సంగు సుబ్బారెడ్డి, నాయకులు ముద్దా బాబు, మిట్టా రమేష్, సంగటి మహేంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పీసీపల్లి: రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని ఎంపీపీ అత్యాల జపన్య, జెడ్పీటీసీ పెద్దిరెడ్డి లక్ష్మీకాంతం అన్నారు. మండలంలోని ముద్దపాడు సచివాలయంలో మంగళవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాసులరెడ్డి, పార్టీ మండల కన్వీనర్ గోపవరపు బొర్రారెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ శీలం సుదర్శనం, సర్పంచ్ మూలె అరుణ రాజశేఖర్ రెడ్డి, ఎంపీటీసీ మూలె రమణారెడ్డి, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

పామూరు: పార్టీ, కులం, మతాలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా పథకాలు అందుతున్నాయని ఎంపీపీ గంగసాని లక్ష్మి, జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య అన్నారు. 3వ సచివాలయ పరిధిలో మంగళవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయంలో పథకాల లబ్ధి వివరాల బోర్డ్, అంకాళమ్మవీధిలో జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో , పార్టీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి , సింగిల్‌విండో చైర్మన్ పువ్వాడి వెంకట సుజాత, పార్టీ పట్టణ అధ్యక్షుడు చాంద్‌బాషా, యూత్ మండల అధ్యక్షుడు యాదాల సాయికిరణ్, సర్పంచ్ రాగమ్మ, కోఆప్షన్ నాయబ్‌రసూల్, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, ఎంపీటీసీ షేక్.అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి అన్నారు. మంగళవారం హాజీపురం సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న 33 సంక్షేమ పథకాలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి, ఈఓపీఆర్డీ షేక్ షరీఫ్, గృహ సారథుల కన్వీనర్ తిరుపతయ్య, మిట్టపాలెం సర్పంచ్ చిన్న సుబ్బరాయుడు, ఉపసర్పంచ్ ఏరువ వెంకటరెడ్డి, కార్యదర్శి పి. రామక్రిష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎస్‌పురం (పామూరు): పేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పథకాలు అమలు చేస్తోందని ఈఓపీఆర్డీ కె.సుందరరామయ్య, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు భువనగిరి వెంకటయ్య అన్నారు. మండలంలోని చింతపూడు సచివాలయం పరిధిలో మంగళవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయ పరిధిలో లబ్ధిదారులు గత నాలుగున్నర సంవత్సరాల కాలంలో పొందిన లబ్ధి వివరాలను ఈవోపీఆర్డీ సుందరరామయ్య వివరించి వివరాలతో కూడిన బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో జేసీఎస్ మండల కన్వీనర్ బైరెడ్డి తిరుపతిరెడ్డి, సర్పంచ్‌లు కంభంపాడు మద్రి రామయ్య, చింతపూడు ముప్పాళ్ల సరోజమ్మ, వసంత రాజు, అంబాల చినవెంకటరెడ్డి, మోరం మురార్జి తదితరులు పాల్గొన్నారు.

సీఎం వైఎస్ జగన్‌తోనే పేదల అభ్యున్నతి

టంగుటూరు: సంక్షేమ పథకాల అమలుతో పేదరికాన్ని రూపు మాపి, వారి పిల్లల భవిష్యత్తు కోసం పాటుపడుతున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అవసరమని వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్ బాబు పేర్కొన్నారు. టంగుటూరు-3వ సచివాలయంలో మంగళవారం సాయంత్రం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వరికూటి మాట్లాడారు. సచివాలయం పరిధిలో గత నాలుగున్నరేళ్లలో డీబీటీ, నాన్ డీబీటీ కింద రూ.28 కోట్లు అందించినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ నర్రా జగదీష్‌బాబు, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు చింతపల్లి హరిబాబు, ఎంపీపీ పటాపంజుల కోటేశ్వరమ్మ, సచివాలయ కన్వీనర్లు సూదనగుంట సంధ్యారాణి, మురళి, గృహసారథులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.


హాజీపురంలో సంక్షేమ పథకాల బోర్డును అవిష్కరిస్తున్న మాజీ ఎంపీపీ బలరామిరెడ్డి

మద్దిపూడి: మండలంలోని కూచిపూడిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమానికి ఎంపీపీ వాకా వెంకటరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అభివృద్ధి పనులు, సంక్షేమ లబ్ధిని గ్రామస్తులకు వివరించారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈఓఆర్డీ సాంబశివరావు, సర్పంచ్ మాచేపల్లి కోటమ్మ, హనుమంతరావు, పంచాయతీ కార్యదర్శి గాయత్రి, బోడ రమణారెడ్డి, యు.చెన్నారెడ్డి, ఇనుకొల్లు మాదిరెడ్డి పాల్గొన్నారు.

సింగరాయకొండ: మండల కేంద్రంలోని గ్రామ సచివాలయం-3 వద్ద మంగళవారం సాయంత్రం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. సచివాలయ పరిధిలో ప్రత్యక్ష, పరోక్ష పథకాల కింద రూ.27.26 కోట్ల లబ్ధి కలిగిందని సర్పంచ్ తాటిపర్తి వనజ వెల్లడించారు. అనంతరం బుంగబావి వద్ద వైఎస్సార్ సీపీ జెండా ఆవిష్కరించారు. వైస్ ఎంపీపీ, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు సామంతుల రవికుమార్‌రెడ్డి, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ యనమల మాధవి, ఏపీఎం డి.జయరాజ్, వైస్ ఎంపీపీ షేక్ షకీల, ఎంపీటీసీ షేక్ బషీరా, పంచాయతీ కార్యదర్శి కోటేశ్వరరావు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.


చింతపూడు సచివాలయంలో పథకాల లబ్ధి బోర్డులు ఆవిష్కరిస్తున్న నాయకులు, అధికారులు


సంక్షేమ పథకాల డిస్‌ప్లేలో ఎంపీపీ, జెడ్పీటీసీ


మరపగుంట్లలో డిజిటల్ బోర్డును ఆవిష్కరిస్తున్న జెడ్పీటీసీ

కొండపి(సింగరాయకొండ): కొండపి మండలంలోని మూగచింతల గ్రామ పచివాయం పరిధిలో ప్రజలకు రూ.17.34 కోట్ల లబ్ధి చేకూరిందని సర్పంచ్ సూర్యనారాయణ తెలిపారు. ఈ మేరకు సచివాలయం వద్ద ఫ్లెక్సీతోపాటు వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. గ్రామ సచివాలయ కన్వీనర్ బచ్చల కోటేశ్వరరావు, ఆళ్ల శ్రీనివాసులరెడ్డి, పంచాయతీ కార్యదర్శి జ్యోతి పాల్గొన్నారు.


రామగోపాలపురంలో నెహ్రూ చిత్రపటానికి నివాళులు


పామూరు కేజీబీవీలో నెహ్రూ చిత్రపటానికి నివాళులు


శీలంవారిపల్లె జెడ్పీహెచ్ఎస్‌లో నెహ్రూ చిత్రపటానికి నివాళులు


సీతారాంపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో నెహ్రూ చిత్రపటానికి నివాళులు


పెదయిర్లపాడులో నెహ్రూకు నివాళులర్పిస్తున్న నాయకులు, అధికారులు

ఘనంగా బాలల దినోత్సవం

పామూరు: బాలల దినోత్సవాన్ని మండలంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక కస్తూరిబాగాంధీ బాలికా విద్యాలయంలో ఎస్ఓ కె.సృజన ఆధ్వర్యంలో జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. లక్ష్మీనరసాపురం జెడ్పీహెచ్ఎస్‌లో హెచ్ఎం సయ్యద్ ఇసాక్ అధ్యక్షతన బాలల దినోత్సవం నిర్వహించారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. మండ్లా శైలజ, ఏవో వాణి, ఇన్‌చార్జ్ హెచ్‌యం. పి.వి.క్రిష్ణ మోహన్, జయలక్ష్మి, సుజాత పాల్గొన్నారు.

సీఎస్‌పురం (పామూరు): మండలంలో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని శీలంవారిపల్లెలోని కదిరి వెంకట నరసయ్య లక్ష్మమ్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్‌లో, నల్లమడుగుల జెడ్పీహెచ్ఎస్‌లో హెచ్ఎంలు నాగినేని తిరుపతయ్య, బి.డేవిడ్, వైఎస్సార్ సీపీ మైనారిటీసెల్ రాష్ట్ర కార్యదర్శి షేక్.బజాజ్ బుజ్జి జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి నివాళులర్పించారు. ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.నాయకులు తీకనం బాబూరావు, ఇరగని మాధవరావు పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలల్లో నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులిర్పంచారు. విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఎంఈఓలు జి. పెద్దిరాజు. ఎస్ .రమణయ్య, హెచ్ఎం జీవి సురేష్‌బాబు, పద్మావతి, పీడీ షేక్ జిలానీ, ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొరు.

వెలిగండ్ల: మండలంలోని పాఠశాలలు, గ్రంథాలయాల్లో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వెలిగండ్ల హైస్కూల్‌లో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. గ్రంథాలయం ఆధ్వర్యంలో కస్తూరిబా పాఠశాల, శ్రీకృష్ణ పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. సాయి పబ్లిక్ స్కూల్‌లో బహుమతులు అందజేశారు. రామగోపాలపురంలో బాలల దినోత్సవం, చాచానెహ్రూ గురించి వివరించారు. తాడివారిపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో విద్యార్థులకు మిఠాయిలు అందజేశారు. హెచ్ఎంలు వై కోటిరెడ్డి, గ్రంథపాలకుడు ఆళ్ల భాస్కర్‌రావు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పీసీపల్లి: మండల పరిధిలోని పెదయిర్లపాడు జెడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం బాలల దినోత్సవం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీపీ అత్యాల జపన్య నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జెడ్పీటీసీ పెద్ది రెడ్డి లక్ష్మీ కాంతం, కొండారెడ్డి, ఓబులకొండారెడ్డి రైతు సంఘం నాయకులు హెచ్ఎం పాల్గొన్నారు.

కనిగిరి రూరల్: నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. స్థానిక కాశిరెడ్డి కాలనీలోని పాఠశాలలో, ఎమ్మెస్సార్ కళాశాలలో జరిగిన బాలల దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రాథమిక తరగతుల నుంచి విలువలతో కూడిన విద్యను, క్రమశిక్షణను అభ్యసించాలని కోరారు. వలంటీర్ నవకుమార్ సహకారంతో 50 మంది విద్యార్థులకు కాపీరైటింగ్ పుస్తకాలు, పెన్సిళ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ టి. వెంకటరెడ్డి, కౌన్సిలర్ శ్రీరాం సతీష్, న్యాయవాది సుమైర్, ఇన్‌చార్జి హెచ్ఎం విజయలక్ష్మి పాల్గొన్నారు.

నెహ్రూ జీవితం ఆదర్శనీయమని ఎంపీడీఓ జేవీబీ మల్లికార్జునరావు అన్నారు. స్థానిక గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభం సందర్భంగా బాలల దినోత్సవం నిర్వహించారు. గ్రంథపాలకుడు ఎస్‌కే షరీఫ్ అహ్మద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎస్‌కే మస్తాన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సింగరాయకొండ: కొండపి నియోజకవర్గంలో బాలల దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని కలికవాయ ప్రాథమికోన్నత పాఠశాలలో నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు అందజేశారు. సర్పంచ్ చిడిపూడి వెంకటరత్నం, హెచ్ఎం నిడమానూరి సురేంద్ర, ఎంపీటీసీ ఉల్చి అరుణ, పీఎంసీ అధ్యక్షుడు చామల వేణుగోపాలరెడ్డి తదితరులు పాల్గొన్నారు. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

కొండపి(సింగరాయకొండ): కొండపి శాఖా గ్రంథాలయంలో జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి ఎంఈఓ కె.సురేఖ పూలమాల వేసి నివాళులర్పించారు. చిన్నారులు నెహ్రూ వేషధారణలో అలరించారు. గ్రంథపాలకుడు బి.కోటేశ్వరరావు, తహసీల్దార్ పి.సింగారావు, ఎంఈఓ-2 రామారావు పాల్గొన్నారు.

జరుగుమల్లి: స్థానిక గ్రంథాలయంలో లైబ్రేరియన్ లక్ష్మీ నరసమ్మ ఆధ్వర్యంలో బాలల దినోత్సవం నిర్వహించారు. నెహ్రూ చిత్రపటానికి ఎంఈఓ బత్తుల నాగేంద్రవదన్ నివాళులర్పించారు. విద్యార్థులు భావిభారత పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయులు వి.అనూరాధ, పి.కవిత, బి.సునీత, బాలబాలికలు పాల్గొన్నారు.

టంగుటూరు: మండలంలోని ఆలకూరపాడు జెడ్పీ హైస్కూల్లో నెహ్రూ చిత్ర పటానికి ఎంఈఓ-2 బాలాజీ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎన్ఆర్ఐ నార్నే శ్రీనివాసులు విద్యార్థులకు పండ్లు పంచి పెట్టారు. ఎంఈఓ-2 బాలాజీ విద్యార్థుల కోసం రెండు బియ్యం బస్తాలు అందించారు. కార్యక్రమంలో హెచ్ఎం వాకా వెంకటేశ్వరరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


విద్యార్థులకు పుస్తకాలు, పెన్సిళ్లు పంపిణీ చేస్తున్న చైర్మన్ అబ్దుల్ గఫార్


కలికవాయ ప్రాథమికోన్నత పాఠశాలలో..


జరుగుమల్లిలో నెహ్రూ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంఈఓ నాగేంద్రవదన్


అలకూరపాడులో నెహ్రూ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంఈఓ-2 బాలాజీ, ఉపాధ్యాయులు


కొండపిలో మాట్లాడుతున్న ఎంఈఓ సురేఖ

హామీలు 98 శాతం అమలు

జరుగుమల్లి: దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో 98 శాతం అమలు చేశారని మండల జేసీఎస్ కన్వీనర్ తాటికొండ రామచంద్రరావు పేర్కొన్నారు. మండల పరిధిలోని వావిలేటిపాడు గ్రామంలో మంగళవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. వావిలేటిపాడు సచివాలయ పరిధిలో సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను ఇప్పటి వరకు రూ.13.21 కోట్లు వెచ్చించినట్లు వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ బత్తిన మనోహర్ వెల్లడించారు. కార్యక్రమంలో మండల నోడల్ అధికారి అంజలీ దేవి, ఎంపీటీసీ బత్తిన నాగలక్ష్మి, సర్పంచ్ పాలేటి వెంకటరత్నం, సచివాలయ కార్యదర్శి జె.బ్రహ్మయ్య గృహ సారథులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.


సంక్షేమ పథకాల లబ్ధి బోర్డును ఆవిష్కరిస్తున్న మనోహర్, రామచంద్రరావు

పంచారామాలకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

టంగుటూరు: టంగుటూరు ఆర్టీసీ డిపో నుంచి కార్తీక మాసం సందర్భంగా అరుణాచలం, శ్రీశైలం, శబరిమలైకి ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు ఒంగోలు డిపో మేనేజర్ ధర్మవరపు శ్రీనివాసులు పేర్కొన్నారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లో, టంగుటూరు పరిసర ప్రాంతాల్లో ఆర్టీసీ ఉద్యోగుల మార్కెటింగ్ విభాగం అధికారి ముఖర్జీ, టంగుటూరు బస్టాండ్ కంట్రోలర్ శోభారాణి సోమవారం పంచరామాల ప్రత్యేక బస్సుల కరపత్రాలు పంపిణీ చేశారు. ప్రయాణికులు పంచరామాలకు 95936, అరుణాచలానికి 95909 నంబర్లతో ఆన్‌లైన్‌లో రిజర్వేషన్ చేయించుకోవాలని సూచించారు. వివరాలకు 7382891954ను సంప్రదించాలని కోరారు.

టీడీపీ అక్రమ ఓట్లపై దృష్టి సారించాలి

టంగుటూరు: బూత్ లెవెల్‌లో టీడీపీ అక్రమ ఓట్లపై దృష్టి సారించి తొలగించేందుకు కృషి చేయాలని వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు సూచించారు. మంగళవారం స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి బూత్ లెవెల్ కమిటీ సభ్యుల వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా వరికూటి మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని ఆరు మండలాలకు చెందిన బూత్ కమిటీ అధ్యక్షులు ఓటరు జాబితాను తనిఖీ చేసి టీడీపీ నేతలు చేర్పించిన దొంగ ఓట్లను తొలగించాలని దిశానిర్దేశం చేశారు. నియోజకవర్గంలో టీడీపీ నేతల అవినీతి, అక్రమాలు, దందాలను ఎండగడుతూ ముందుకు సాగాలని చెప్పారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు చింతపల్లి హరిబాబు, రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పుట్టా వెంకట్రావు, రాష్ట్ర కార్యదర్శి డాకా పిచ్చిరెడ్డి, టంగుటూరు మండల పార్టీ అధ్యక్షులు మల్లవరపు రాఘవరెడ్డి, మిగిలిన మండలాల పార్టీ అధ్యక్షులు, జేసీఎస్ కన్వీనర్లు పాల్గొన్నారు.


బీఎల్‌ఏలకు దిశానిర్దేశం చేస్తున్న అశోక్‌బాబు